ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.07.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 3 దేశాల పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మెల్‌బోర్న్ చేరుకుంటారు.
2. వివిధ రంగాలపై ఎల్ నినో చూపించే ప్రభావం, సన్నద్ధత చర్యలపై ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి డాక్టర్ పి.కె. మిశ్రా అధ్యక్షతన నిన్న ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.
3. ఇరాన్ దాడులకు ప్రతిస్పందనగా, అమెరికా తాజాగా ఇరాన్‌పై, 80కి పైగా ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిపింది.
4. పశ్చిమ బెంగాల్, సిక్కిం, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, గుజరాత్, రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది.

----------------------------------

## PM-AUSTRALIA VISIT

3 దేశాల పర్యటనలో భాగంగా రెండవ విడతగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మెల్‌బోర్న్ చేరుకుంటారు. అక్కడ ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి మూడవ భారత్-ఆస్ట్రేలియా వార్షిక సదస్సులో పాల్గొంటారు. మోదీ భారత్-ఆస్ట్రేలియా సీఈఓల సదస్సులో పాల్గొని, ఇరు దేశాలలోని ప్రముఖ వ్యాపారవేత్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అలాగే భారత్-

ఆస్ట్రేలియా సంబంధాలకు కీలకంగా ఉన్న ప్రవాస భారతీయులను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు.

**NSD**

--------------------------------

## PM - INDIAN DIASPORA

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న జకార్తాలో జరిగిన ప్రవాస భారతీయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ... ఇండోనేషియా పురోగతి, శ్రేయస్సుకు ప్రవాస భారతీయులు అందిస్తున్న సహకారం, స్నేహం - వారధిగా నిలుస్తోందని అన్నారు. ఇటీవలి కాలంలో భారత్ సాధించిన పురోగతిని ప్రధానమంత్రి ఈ సందర్భంగా వివరించారు. అత్యాధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధి నుండి స్టార్టప్ విప్లవం వరకు, సామాజిక అభివృద్ధి కార్యక్రమాల గణనీయమైన విస్తరణ ద్వారా 25 కోట్ల కంటే ఎక్కువ మంది ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉందని, ఇది ప్రపంచ వృద్ధికి భారత్ ను ఒక కీలక శక్తిగా మార్చిందని పేర్కొన్నారు.

వికసిత్ భారత్ 2047, ఇండోనేషియా ఎమాస్ 2045 ల ఉమ్మడి ఆశయాలను సాకారం చేసేందుకు ప్రవాస భారతీయులు తమ వంతు కృషి చేయాలని మోదీ పిలుపునిచ్చారు.

**NSD**

--------------------------------

## PM - INDONESIAN PARLIAMENT

ఇండోనేషియా పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారతీయ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ చరిత్ర సృష్టించారు. జకార్తాలో ఇండోనేషియా ప్రజాప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ఉమ్మడి నాగరికత వారసత్వం, ప్రజాస్వామ్య విలువలు భవిష్యత్తుపై ఉమ్మడి దృక్పథంతో

కూడిన ద్వైపాక్షిక సంబంధాలలో ఒక కొత్త శకానికి మోదీ పిలుపునిచ్చారు. భారతదేశాన్ని ప్రజాస్వామ్య జనని గా అభివర్ణించిన ప్రధానమంత్రి.. ఇండోనేషియాతో ప్రజాస్వామ్య బంధాలను బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని చెప్పారు.

**NSD**

--------------------------------

## REV. PMO-EL NINO REVIEW MEETING

వివిధ రంగాలపై 'ఎల్ నినో' చూపించే ప్రభావం, దానికి సంబంధించిన సన్నద్ధత చర్యలపై ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి డాక్టర్ పి.కె. మిశ్రా అధ్యక్షతన నిన్న ఒక ఉన్నత స్థాయి సమీక్షా జరిగింది. ఈ సమీక్షలో పదిహేనుకు పైగా మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పరిస్థితిని పర్యవేక్షించాలని, వర్షాభావం లేదా రుతుపవనాల రాక ఆలస్యం కావడం వల్ల ప్రభావితమయ్యే జిల్లాల పరిస్థితిని రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ అంచనా వేయాలని డాక్టర్ మిశ్రా ఆదేశించారు. తద్వారా అవసరమైనప్పుడు తగిన నివారణ చర్యలు చేపట్టవచ్చని పేర్కొన్నారు. ప్రభావిత జిల్లాల్లో తగినంత తాగునీరు అందుబాటులో ఉండేలా చూడటానికే ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అలాగే జలాశయాలలోని నీటిని గరిష్టంగా వినియోగించుకోవాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వాడాలని ఆయన ఆదేశించారు.

**NSD**

--------------------------------

## BRICS-WOMEN MINISTERIAL MEET

భారత్ అధ్యక్షతన ఈరోజు నుండి కేరళలోని కొచ్చిలో రెండు రోజుల 'బ్రిక్స్ మహిళా మంత్రిత్వ స్థాయి సమావేశాన్ని' నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల మంత్రులు మహిళల నేతృత్వంలోని అభివృద్ధి కోసం పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడంతో

పాటు, ఒక ఉమ్మడి దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్తారని మహిళా  శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది. వారు ప్రతిపాదిత ఫలితాలపై చర్చించడంతో పాటు బ్రిక్స్ సభ్య దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తారు. ఈ కార్యక్రమంలో ఒక ప్లీనరీ సెషన్‌తో పాటు ప్రముఖ నిపుణులు, విధాన రూపకర్తలు  నిపుణులతో కూడిన నేపథ్య ప్యానెల్ చర్చలు కూడా ఉంటాయి. ఇది అనుభవాలను పంచుకోవడానికి, వినూత్న విధానాలను మార్పిడి చేసుకోవడానికి  మహిళా సాధికారత కోసం భాగస్వామ్యాలను పెంపొందించుకోవడానికి ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ నెల 6, 7 తేదీలలో జరిగిన 'బ్రిక్స్ ఉమెన్ వర్కింగ్ గ్రూప్' సమావేశం తర్వాత ఈ మంత్రిత్వ స్థాయి సమావేశం జరుగుతోంది. ఆ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో ఉన్నతాధికారులు 'బ్రిక్స్ ఉమెన్ ట్రాక్' కింద ఉన్న ప్రాధాన్యత రంగాలపై లోతైన చర్చలు జరిపారు. ఈ ఉమ్మడి మంత్రిత్వ స్థాయి సమావేశం మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించడం, ఆర్థిక అవకాశాలను విస్తరించడం  డిజిటల్ అలాగే ఆర్థిక సమగ్రతను బలోపేతం చేయడంపై ఉన్నత స్థాయి చర్చలకు ఒక వేదికగా ఉపయోగపడనుంది.

**NSD**

---------------------------------

## DAY US-IRAN STRIKES

హార్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న వాణిజ్య నౌకలపై ఇరాన్ ఇటీవల జరిపిన దాడులకు ప్రతిస్పందనగా, అమెరికా, ఇరాన్‌పై కొత్తగా 80కి పైగా ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిపింది. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, తీరప్రాంత రాడార్ కేంద్రాలు, యాంటీ-షిప్ క్షిపణి వ్యవస్థలతో పాటు, హార్ముజ్ జలసంధి పరిసర ప్రాంతాలలో ఉన్న 60కి పైగా ప్రాంతాల్లో, బోట్లను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. అంతర్జాతీయ నౌకాయానంపై దాడులు చేయగల ఇరాన్ సామర్థ్యాన్ని బలహీనపరచడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యమని అమెరికా తెలిపింది. అలాగే పౌర సిబ్బందితో వెళ్తున్న వాణిజ్య నౌకలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుంటోందని అమెరికా ఆరోపించింది.

**NSD**

--------------------------------

## RIJIJU - CHANDRASHEKHAR

మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఈరోజు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, జాతీయ ప్రయోజనాల పట్ల ఆయనకున్న అచంచలమైన అంకితభావం భారతీయ రాజకీయాల్లో ఒక అమూల్యమైన వారసత్వమని రిజిజు పేర్కొన్నారు.

**NSD**

--------------------------------

## IMD-WEATHER

రాబోయే 2-3 రోజుల్లో ఉత్తర అరేబియా సముద్రంలోని మిగిలిన భాగాలు, రాజస్థాన్, హర్యానా, పంజాబ్‌లలోకి నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ బెంగాల్, సిక్కిం, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, గుజరాత్, కొంకణ్-గోవాలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, తెలంగాణలలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే ఆంధ్రప్రదేశ్, లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు, బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

**NSD**

--------------------------------

**T20 CRICKET - INDIA**

ఐదు మ్యాచ్ లో పురుషుల టీ20 క్రికెట్ సిరీస్ లో భాగంగా నాటింగ్‌హామ్‌లోని ట్రెంట్ బ్రిడ్జ్‌లో నిన్న రాత్రి జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 125 పరుగుల తేడాతో భారత్‌పై విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 202 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 11.4 ఓవర్లలో కేవలం 76 పరుగులకే ఆలౌట్ అయింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. ఈ విజయంతో 5 మ్యాచ్ ల సిరీస్ లో ఇంగ్లాండ్ 2-0 తేడాతో ఆధిక్యంలో ఉంది.

ఈ సిరీస్ లో చివరి రెండు మ్యాచ్ లకు బ్రిస్టల్, సౌతాంప్టన్ వేదికలు కానున్నాయి. దీని తర్వాత, భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ జరుగుతుంది.

**NSD**

--------------------------------

**FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచ కప్ ఫుట్‌బాల్‌లో భాగంగా వ్యాంకోవర్‌లో జరిగిన మ్యాచ్ లో స్విట్జర్లాండ్ - కొలంబియాను 4-3 తేడాతో ఓడించి, 1954 తర్వాత మొదటిసారిగా ఫిఫా ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకుంది. అట్లాంటాలో జరిగిన మరొక 'రౌండ్ ఆఫ్ 16' మ్యాచ్‌లో, అర్జెంటీనా 3-2 తేడాతో ఈజిప్టును ఓడించింది. ఈ విజయంతో అర్జెంటీనా ఈ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించింది.

**NSD**

-------------------------------------------

**SHUKLA::SWATI MP-II**
**08.07.2026**
**PM-AUSTRALIA VISIT**

In the second leg of his 3-nation tour, Prime Minister Narendra Modi will reach Melbourne today on a 3-day visit, where he will participate in the

third India-Australia Annual Summit with Australian Prime Minister Anthony Albanese. Prime Minister Modi will also participate in the India-Australia CEOs Forum, where he will address a gathering of top business leaders from both countries. Mr Modi will also address a large gathering of the Indian Diaspora, who constitute a strong pillar of the India-Australia relationship. Our correspondent has filed this report:

**SUHAS RAM/MELBOURNE/MAIL/0704**

**SHUKLA MP-II**
**08.07.2026**

**PM - INDONESIAN PARLIAMENT**

Prime Minister Narendra Modi has became the first Indian Prime Minister to address the Parliament of Indonesia. Addressing Indonesian lawmakers in Jakarta, Mr Modi called for a new era in bilateral relations anchored in shared civilisational heritage, democratic values and a common vision for the future. Describing India as the "Mother of Democracy," the Prime Minister said New Delhi is committed to strengthening democratic linkages with Indonesia. He said, the two countries are natural and trusted partners bound by centuries of shared history, maritime connections and cultural exchanges. Recalling over 2,000 years of civilisational engagement across the Indian Ocean, PM Modi said the exchange of ideas, trade, culture and faith had laid the foundation for the enduring relationship between the two nations. He also highlighted the common ideals of "Vasudhaiva Kutumbakam" (The World is One Family) and Indonesia's national motto, "Bhinneka Tunggal Ika" (Unity in Diversity), saying these values continue to guide the India-Indonesia partnership.

**GAURAV DP-I 08-07-2026**
**RIJIJU - CHANDRASHEKHAR**

Parliamentary Affairs Minister Kiren Rijiju today paid tributes to former Prime Minister Chandrashekhar on his death anniversary. In a social media post, Mr Rijiju said that his unwavering dedication to social justice, democratic values, and the national interest constitutes an invaluable legacy in Indian politics. He said, Chandrashekhar's ideas and the ideal of public service continue to inspire everyone towards nation-building.

**<><>DIPENDRA/1055 HRS**

**SHUKLA MP-I**

**08-07-2026**
**REV. PMO-EL NINO REVIEW MEETING**

The Prime Minister's Office (PMO) held a high level review meeting to review possible impact of El Nino on various sectors and preparedness measures. The meeting was held under the chairmanship of Principal Secretary to Prime Minister Dr. P.K.Mishra at the Seva Theerth yesterday. Secretaries and senior officials of more than fifteen Ministries were present at the meeting. Dr Mishra directed that the overall situation should be continuously monitored and the impact of the monsoon or delayed monsoon on vulnerable districts must be assessed in coordination with States so that remedial action can be taken up, when necessary. He emphasized that ensuring adequate availability of drinking water in vulnerable districts must be a top priority and directed optimal reservoir water utilization and judicious use of available water. More from our Correspondent:

**PRIYA/ANUPAM/0714**

**SHUKLA MP-II 08.07.2026**
**PM - INDIAN DIASPORA**

Prime Minister Narendra Modi participated in an Indian community reception in Jakarta yesterday. As a special gesture, Indonesian President Prabowo Subianto also joined Prime Minister Modi at the event. Addressing the gathering, Mr Modi commended the Indian diaspora for its contribution to Indonesia's progress and prosperity and for serving as a living bridge of friendship between the two countries. Prime Minister highlighted the notable progress achieved by India in recent years, from next generation infrastructure development to start up revolution and significant expansion in social development programmes that has enabled over 25 crore people to move out of poverty. He noted that India has been the fastest growing major economy in the world for several years now, and this has made the country a key-driver of the global growth. Prime Minister expressed that the changes happening in India should be seen as aspirations of 1.4 billion people in motion. Mr Modi called upon the Indian community to contribute towards realizing the shared aspirations of Viksit Bharat 2047 and Indonesia Emas 2045. He further noted that India is committed to act as a force multiplier for bringing progress and prosperity in Indonesia and in the

ASEAN region.

**SANDIPON DASGUPTA/JAKARTA/MAIL/0654**

**GAURAV DP-II 08-07-2026**

**DAY US-IRAN STRIKES**

The US has carried out a fresh round of airstrikes on Iran, targeting more than 80 locations in response to Iran's latest attacks on commercial ships passing through the Strait of Hormuz. According to U.S. Central Command (CENTCOM), the strikes targeted Iranian air defence systems, command and control centres, coastal radar sites, anti-ship missile systems, and more than 60 Islamic Revolutionary Guard Corps fast boats in and around the Strait of Hormuz. The US said the operation was aimed at weakening Iran's ability to attack international shipping. It also accused Tehran of targeting commercial vessels carrying civilian crews.

Iran confirmed that the strikes had taken place but did not report any casualties or damage. Iranian state media said explosions were heard in Bandar Abbas, Qeshm and Sirik. Iran's central military command warned that it would respond decisively to what it called an act of aggression and terrorism. It also said Iran would not allow any interference in the affairs of the Strait of Hormuz or permit others to control it.

Meanwhile, the United States has revoked a licence that had allowed Iran to sell oil under the interim agreement. The licence had enabled Iran to openly export oil on the international market and receive payments in US dollars for the first time in years. Iran has long been suspected of selling sanctioned crude oil to China at below-market prices. Iran strongly condemned the latest US military action and the decision to cancel sanctions waivers on its oil exports. In a social media post, Iranian Deputy Foreign Minister Kazem Gharibabadi said the US actions, including the latest strikes, were a serious violation of bilateral understandings.

Meanwhile, Kuwait has said that its air defence systems are activated today to intercept incoming missiles after the United States carried out airstrikes on Iran. Earlier, Bahrain also reported incoming missiles. There are no immediate reports of any damage or casualties. Both Bahrain and Kuwait have previously been targeted by Iranian attacks.

**NEELAM/CENTCOM/PTI/NET/1102**

**SHUKLA MP-I 08-07-2026**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) informed that conditions are favourable for southwest monsoon to further advance into the remaining parts of North Arabian Sea, Rajasthan, Haryana and Punjab during next 2-3 days. The Met Department forecast very heavy rainfall today over Sub Himalayan West Bengal, Sikkim, Maharashtra, Coastal Karnataka, East Rajasthan, Gujarat, Konkan and Goa and South Interior Karnataka. Moderate to heavy rainfall is also expected during the day at places over Delhi, Haryana, Chandigarh, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, and parts of North-east India. Thunder squalls are expected in Gujarat Region, Karnataka, Tamil Nadu Puducherry, Karaikal and Telangana. IMD said that thunderstorms, gusty winds and lightning are likely to occur today over Andhra Pradesh, Lakshadweep, Andaman and Nicobar Islands, Bihar, Odisha, West Bengaland Sikkim.

Meanwhile, several parts of the National Capital received rainfall this morning.

**PRIYA/0733**